; మరియు ఇలా అన్నారు: “మొక్కుకోవడం ఏ మంచినీ, శుభాన్నీ తీసుకొని రాదు, అది కేవలం పిసినారి నుండి ఎంతో కొంత బయటకు తీసే మార్గము మాత్రమే.”

అబ్దుల్లాహ్ ఇబ్న్ ఉమర్ రదియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : “(ఏ విషయం కొరకైనా) మొక్కుకోవడాన్ని (మొక్కుబడులను) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిషేధించినారు; మరియు ఇలా అన్నారు: “మొక్కుకోవడం ఏ మంచినీ, శుభాన్నీ తీసుకొని రాదు, అది కేవలం పిసినారి నుండి ఎంతో కొంత బయటకు తీసే మార్గము మాత్రమే.” [దృఢమైనది] [ముత్తఫిఖ్ అలైహి]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విషయం గురించైనా మొక్కుకోవడాన్ని నిషేధించినారు. మొక్కుకొనుట అంటే ఒక వ్యక్తి, షరియత్ ప్రధాత అయిన అల్లాహ్ ద్వారా అతనిపై ‘విధి’ చేయబడని విషయాన్ని తనపై విధిగావించుకొనుట. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “మొక్కుబడులు (విధిలిఖితమైన) ఏ విషయాన్నీ ముందుకు జరుపలేవు, అలాగే వెనుకకూ జరుపలేవు. అవి, తనపై విధిగావించబడిన వాటిని తప్ప (స్వచ్ఛంద ఆరాధనలు) ఏవీ చేయని పిసినారి నుండి నిశ్చయంగా ఎంతో కొంత బయటకు తీయగలవు. మొక్కుబడులు అతని విధివ్రాతలో లేని ఏ విషయాన్నీ అతని కొరకు తీసుకుని రాలేవు.”

https://sunnah.global/hadeeth/te/show/2960